# కాలయముడు

- భార్య స్వాతిని, ముక్కలు ముక్కలుగా చేసి చంపిన భర్త మహేందర్ రెడ్డి..
- స్వాతిని రంపంతో ముక్కలు ముక్కలు చేసి కవర్‌లో చుట్టి భర్త మహేందర్‌రెడ్డి మూసిలో పడేశాడు
- కులాంతర వివాహం కావడంతో కాలయముడు మహేందర్‌రెడ్డి
- హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన హత్య

గర్భిణి అని చూడకుండ భార్య హత్య

**మేడ్చల్ - ఆగష్టు 24:**(నవభూమి ప్రతినిధి)వికారాబాద్ కామారెడ్డిగూడకి చెందిన యాదవ కులానికి చెందిన స్వాతి(22 అలియాస్ జ్యోతి), అదే గ్రామానికి చెందిన సామల మహేందర్ రెడ్డియం ప్రేమ వివాహం చేసుకుంది. హైదరాబాద్ నగరానికి వచ్చి బోడుప్పల్ లోని బాలాజీహిల్స్ లో 25రోజుల క్రితం వచ్చి అద్దెకు ఉంటున్నారు. మహేందర్ రెడ్డి క్యాబ్ డ్రైవర్ నడుపుతున్నాడు

. స్వాతిగర్భవతిఅనితెలుస్తుంది. మహేందర్ రెడ్డి బంధువు పోలీసులకు తెలపడంతో చేయడంతో వెలుగులోకి వచ్చిన ఘటన. పోలీసుల అదుపులో నిందితుడు



మహేందర్ రెడ్డిఇద్దరీ మధ్య ఏమి జరిగింది అనేది, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గతంలో ఇద్దరు ఇదే ప్రాంతంలోని ఇదే ఇంట్లో ఓ పది నెలలు ఉండి వెళ్ళినట్లు స్థానికులు చెప్తున్నారు. మళ్ళీ 25రోజుల క్రితం ఇక్కడికి వచ్చి ఉంటున్నారు. వీరు ప్రేమ వివాహం ఎప్పుడూ చేసుకున్నారు అనేది పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాళ్ళు, చేతులు, తల వేరు చేసి ఎక్కడో వేసినట్లు తెలుస్తుంది. అవి ఇంకా పోలీసులకు దొరకనట్లు తెలుస్తుంది. ఓన్లీ ఛాతీ భాగంలో ఉన్న భాగం మాత్రమే ఉంది. చేతులు భుజాల వరకు, కాళ్ళు గజ్జల వరకు, అలాగే తల కట్ చేసినట్లు సమాచారం. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి బోడుప్పల్ ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో భార్య ను చంపి ముక్కలు చేసిన ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు తన భార్య స్వాతిని ముక్కలుగా నరికిన నేపథ్యంలో అతడిని విచారించగా విస్తుపోయే నిజాలు వెలికిచూసాయి ..మృతదేహం ముక్కలు చేసి తల , కాళ్లు , చేతులు మూసీ నదిలో పడేసినట్లు విచారణలో నిందితుడు మహేందర్ రెడ్డి చెప్పాడు మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం ప్రతాపసింగారం గ్రామంలో నిందితుడు మహేందర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు అతడిని తీసుకుని వచ్చి మూసీ నది లో మృతురాలి మృతదేహం విడి భాగాల కోసం పోలీసులు గాలిస్తున్నారు





..బోడుప్పల్ భార్య హత్య కేసు ఇప్పటివరకు తెలిసిన వివరాలుఘటన స్థలం: మెదిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, బోడుప్పల్. మృతురాలు: స్వాతి అలియాస్ జ్యోతి వయసు 22. ఆమె పరిస్థితి: 5 నెలల గర్భవతి. అభియోగి-భర్త మహేందర్ రెడ్డి. ఘటన ఎలా జరిగింది. భర్తభార్య మధ్య తరచూ గొడవలు జరిగేవని పొరుగువారు చెబుతున్నారు. ఆగస్టు 23వ తేదీ రాత్రి వివాదం మరింతగా పెరిగి, భర్త స్వాతిని గొంతు నులిమి చంపాడు. హత్య చేసిన తర్వాత, ఆమె శవాన్ని దాచేందుకు దేహాన్ని ముక్కలుగా చేసి బ్యాగుల్లో పెట్టాడు. కొన్ని ముక్కలను ఇంట్లోనే దాచాడు, మరికొన్నింటిని చెత్తలో పారేయాలనియత్నించాడు. బయటపడిన తీరుఉదయం 3 గంటల సమయంలో పక్కింటివారు అనుమానాస్పద కదలికలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.



పోలీసులు వెంటనే చేరుకుని టోర్సో, చేతులు, కాళ్ల వేరుచేసిన స్థితిలో స్వాధీనం చేసుకున్నారు. మిగతా అవశేషాలను వెతికే పనిలో ఉన్నారు. పోలీసులు చెప్పినది భర్తను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. హత్య వెనుక కారణం తరచూ జరిగే దాంపత్య కలహాలు, మానసిక ఆవేశం అని అనుమానం. పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. ఇది ప్రస్తుతం హైదరాబాదులో పెద్ద సంచలనంగా మారింది. పథకం ప్రకారం మహేందర్ రెడ్డి భార్య స్వాతి నుంచి హత్య మల్కాజిగిరి డిసిసి పద్మాజరెడ్డి తెలిపారు.



## సురవరం మృతి తెలంగాణకే తీరని లోటు

3




నవభూమి హైదరాబాద్

25 ఆగస్టు,2025 సోమవారం|పేజీలు:12

www.epaper.navabhoomi.in


# సహస్ర హత్యకు క్రైమ్ స్క్రిప్ట్!

- మైనర్‌ల మానసిక స్థితిపై ఓటీటీ, యూట్యూబ్‌ల ప్రభావం
- క్రైమ్‌ను ప్లాన్ చేసి అమలు చేయాలనే ఆలోచనలు అతన్ని క్రమంగా సైకోగా మార్చాయి




భూమి శ్రీనివాస్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి:** కూకట్ పల్లిలో జరిగిన సహస్ర హత్య కేసులో దిగ్భ్రాంతికరమైన విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. 12 ఏళ్ల అమాయక బాలికను అత్యంత కిరాతకంగా చంపిన 14 ఏళ్ల మైనర్ బాలుడిలో సైకో మైండ్ ఎలా డెవలప్ అయిందనే విషయం ఇప్పుడు సంచలనంగా మారింది. అతడు రాసుకున్న క్రైమ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకోగా, ఆ నోట్‌లోని అంశాలు సినిమా స్క్రిప్ట్‌ను తలపించడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ కేసు దర్యాప్తులో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించిన వివరాలతో పాటు, అనేక షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. సైకో మైండ్ ఎలా డెవలప్ అయింది? నిందితుడైన మైనర్ బాలుడు సాధారణ విద్యార్థే అయినప్పటికీ, ఓటీటీ ప్లాట్‌ఫార్మ్, యూట్యూబ్‌లో ప్రసారమయ్యే క్రైమ్ సన్నివేశాలు, సస్పెన్స్ థ్రిల్లర్ వీడియోలు అతని మనసుపై తీవ్ర ప్రభావం చూపాయి. గత కొద్ది రోజులుగా ఎలా దొంగతనం చేయాలి?, పట్టుబడితే ఎలా తప్పించుకోవాలి? వంటి కంటెంట్‌ను గూగుల్‌లో వెతుకుతున్నట్లు ఫోరెన్సిక్ డేటాలో వెల్లడైంది. అతని మొబైల్ బ్రౌజింగ్ హిస్టరీలో హౌ టు కిల్ సమ్‌వన్ క్విక్, హౌ టు క్లీన్ బ్లడ్ స్టైన్స్ వంటి దిగ్భ్రాంతికరమైన సెర్చ్‌లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. కాగా ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల క్రికెట్ బ్యాట్ కొనాలన్న అతని కోరిక తీరకపోవడంతో, దొంగతనం చేయాలనే ఆలోచన చేశాడు. అయితే ఆ ఆలోచన చివరకు మైనర్ అయిన ఒక అమాయకురాలి హత్యకు దారితీసింది. బాలుడి క్రైమ్ నోట్‌లో షాకింగ్ పాయింట్స్ పోలీసులు నిందితుడి స్కూల్ బ్యాగ్‌లో నుండి ఒక నోట్ పేపర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో అతడు రాసుకున్న ప్రణాళిక చూసి పోలీసులు సైతం నివ్వెరపోయారు. ఆ నోట్‌లో ఇలా ఉంది: ఫస్ట్ ఎంటర్ కరెక్ట్ టైమ్, నో ఐవిట్నెస్, కత్తి వెంట తీసుకెళ్లు, రక్తం వస్తే బట్టలు కడగాలి, ఎవరైనా చూశారంటే నో మెర్సీ, బ్యాట్ తీసుకుని నేరుగా బయటికి రావాలి వంటి ఈ నోట్‌లోని అంశాలు చూస్తే, ఇది ఏదో సినిమా స్క్రిప్ట్ లా అనిపిస్తుంది. అయితే ఇది ఒక మైనర్ మనసులో నాటుకు పోయిన నేరపూరిత ఆలోచన అని పోలీసులు తెలిపారు. ఓటీటీ ప్రభావం.. సమాజానికి హెచ్చరిక క్రైమ్ సిరీస్, వెబ్ షోలు, యాక్షన్ సినిమాలు పిల్లల మనసుపై ఎంతటి దుష్ప్రభావం చూపుతున్నాయో ఈ కేసు మరోసారి రుజువు చేసింది. నేరం చేసినా తప్పించుకోవచ్చు అనే భావన, సమర్థవంతంగా ప్రణాళిక వేసుకుంటే ఎవరూ పట్టుకోలేరు అనే నమ్మకం ఆ మైనర్ మనసులో నాటుకుపోయింది. మనస్తత్వ శాస్త్రవేత్తల ప్రకారం, 12 నుంచి 16 ఏళ్ల మధ్య వయసు పిల్లలలో ఆసక్తితో పాటు ప్రమాదకరమైన ఉత్సుకత పెరుగుతుంది. ఈ కేసులో కూడా అదే జరిగింది. క్రైమ్‌ను ప్లాన్ చేసి అమలు చేయాలనే ఆలోచనలు అతన్ని క్రమంగా సైకోగా మార్చాయి. టెక్నాలజీ ఫెయిల్.. మానవ మేధస్సు గెలిచింది ఈ కేసులో టెక్నికల్ ఆధారాలు ఏవీ లభించకపోయినప్పటికీ, పోలీసుల మానవ మేధస్సు, పట్టుదల విజయం సాధించాయి అని చెప్పవచ్చు. సహస్ర హత్య జరిగిన తర్వాత మూడు రోజుల పాటు పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఇంటిలో దొంగతనం జరిగినట్లు కూడా ఆధారాలు లేకపోవడంతో, అదే అపార్ట్మెంట్లోని ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఇచ్చిన సమాచారం తో, పోలీసులకు అనుమానం పక్కింటి కుర్రాడిపైకి మళ్లింది. అతని ప్రవర్తనలోని అనుమానాస్పద మార్పులను గుర్తించి పోలీసులు నిలదీయగా, చివరికి బాలుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ కేసు సమాజానికి అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌పై కంటెంట్ నియంత్రణ, మైనర్‌లకు క్రైమ్ కంటెంట్ అందుబాటులోకి రాకుండా నిరోధించడం వంటివి తల్లిదండ్రుల పర్యవేక్షణపై ఆధారపడి ఉంటుందని ఈ కేసు స్పష్టం చేసింది. ఇలాంటి భయంకరమైన ప్రభావాలు సమాజంలో మరింత పెరగకుండా ఉండాలంటే, తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వాడకాన్ని కచ్చితంగా పర్యవేక్షించాలని పోలీసులు సూచించారు. లేకపోతే, సహస్ర హత్యలాంటి సంఘటనలు మరిన్ని జరగవచ్చని వారు హెచ్చరించారు.

# ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24** :రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,కోడలు అనీల తదితరులతో కలిసి చిన్నారి అంబటి ఆరాధ్య గౌరీని ఆశీర్వదించారు.డాక్టర్ గాయత్రి-రామ్ దంపతుల కుమార్తె ఆరాధ్య గౌరీ బారసాల వేడుక ఆదివారం ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటరులో కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల ఆశీస్సుల మధ్య ఘనంగా జరిగింది.డాక్టర్ గాయత్రి ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీల కోడలు అనీలకు స్వయానా చెల్లెలు.ఆరాధ్య గౌరీ బారసాల సందర్భంగా ఆమె తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేశారు.చిన్నారి ఆరాధ్య గౌరీని తాత-నాయనమ్మ రవిచంద్ర-విజయలక్ష్మీ,మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని,అమ్మమ్మ రేవతి పద్మ,పెద్దమ్మ అనీల తదితరులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు డాక్టర్ గాయత్రి-రామ్ దంపతులకు రవిచంద్ర-విజయలక్ష్మీ, డాక్టర్ గంగాభవానిలు కేక్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం: బట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24**: స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ప్రజా భవన్ లో సమావేశమైంది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు సబ్ కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఆడిటర్ జనరల్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణి చేసిన మల్కాజిగిరి కార్పొరేటర్

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి** : శ్రీ వినాయక చవితి సందర్భంగా ఇళ్లలో ప్రతిష్టించుకునేందు ఆదివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ శివపురి లో మట్టి గణపతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో వర్ధని , పార్వతి, రవి, వేణు, మురళి గౌడ్, మాధవ్, రామకృష్ణ , లక్సమాన్, అజయ్, అచ్యుత్ కుమార్ పాల్గొన్నారు.



# స్థానికులకు కనీసం 10 పని రోజుల కల్పన చట్టం తెస్తాం

## ■ జై స్వరాజ్ అధినేత కేఎస్ఆర్ గౌడ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24** :జై స్వరాజ్ జెండా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తాం - జేఎస్టీయూసీ అధ్యక్షుడు గోలుకొండ రత్నం మల్కాజిగిరిలో ఘనంగా జరిగిన జేఎస్టీయూసీ జెండా పండుగ జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ జెండా పండుగలు వాడ వాడల ప్రతి కార్మికుడికి ఇంటింటా ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్లోని మల్కాజిగిరి జిల్లాలోని హైదరాబాద్ కు చెందిన మల్కాజిగిరిలోని వినాయక్ నగర్ కాలనీలో మూడు గుళ్ల ప్రాంతంలో జిల్లా అధ్యక్షుడు మంతపురం శ్రీను ఇంటి వద్ద జెండా పండుగ ఈరోజు ఘనంగా జరిగింది. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం నేతృత్వంలో ఈ జై స్వరాజ్ జెండా పండుగలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ జేఎస్టీయూసీ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అసంఘటిత, భవన నిర్మాణ కార్మికునికి ప్రభుత్వం విధిగా నెలలో కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక కార్మికులను కాపాడుకోవడంతో పాటు పేదరిక నిర్మూలనకు ఈ చట్టం దారులు వేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక కార్మికులకు పని లేదా ఉపాధి కల్పించే చట్టాన్ని తమ జై స్వరాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకుని వస్తుందని కేఎస్ఆర్ గౌడ వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు ఈ చట్టం విప్లవాత్మకంగా పని చేస్తుందని, రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ జెండాను ఎగురవేసి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి కార్మికుడికి చేరే విధంగా జెండా పండుగ కార్యక్రమం నిర్వహిస్తామని, కార్మికుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం తెలిపారు. మంచి కార్మిక నాయకులు, కార్మిక లోకానికి మేలు చేయాలనుకునే వారు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ లో చేరుతున్నారని ఆయన అన్నారు. తమ ఇంటి వద్ద జెండా పండుగ కార్యక్రమం జరగడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని, తమ బస్తీలో అనేక మందికి లేబర్ కార్డులు ఇప్పించానని, కార్మికుల కోసం తాను ఇంకా చాలా సేవ చేస్తానని మంతపురం శ్రీను ఈ సందర్భంగా తెలిపారు.
జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్, రాష్ట్ర కార్యదర్శి గోలుకొండ లక్ష్మీ నారాయణ, మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు జి. సోమయ్య , విజయ, ప్రకాష్, రజిత తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులు ఆర్. మధు, ఎం. సోమయ్య, కె. ఎల్లయ్య, పి.మధు, పి. అంజయ్య, ఎస్. శ్రీశైలం, విజయ్, అనిల్, ఆనంద్, చంద్రమ్మ, లక్ష్మీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

## ■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య





**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, అగస్టు24:** ప్రజలందరికి సమానత్వ హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు.ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ సంస్థ అధ్వర్యంలో శనివారంనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం లో భారత రాజ్యాంగం మానవ హక్కులు అనే అంశం పై జాతీయ సెమినార్ జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్యా అధిదిగా హజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.అర్.అంబేద్కర్ తన కుటుంబాన్ని త్యాగం చేసి భారత దేశంలో ని కొట్లాది మంది దళిత బహుజనుల జివితాలలో వెలుగులు నింపారన్నారు.అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయకపొతె దళితులు వెట్టి చాకిరిలో మగ్గె వారన్నారు. అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొవాలన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగిన కమిషన్ బాధితుల వద్దకు వెళ్ళి వారి కి దైర్యం చెప్పి నిందితులను అరెస్టు చెయించమన్నారు.కులాంతార వివాహం చెసుకున్న మాల బంటి,పై అధి కారుల వెదింపులకు బలైన ఎస్.ఐ శ్రీ రాముల శ్రీనివాస్, చెంచు ఈశ్వరమ్మ,మూడుమాల్ లో దేవాలయం లో దళితుడైన ఒబులేష్ పెండ్లి అడ్డుకున్న తదితర సంఘటనల పై కమిషన్ బాధితుల పక్షనా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొపెసర్ లు ప్రభాకర్,వెంకటదాస్,స్వామి దాస్,కెవిపిఎస్ స్కైలాబ్,డిబిఎఫ్ శంకర్,సిద్దార్ద తదితరులు పాల్గొన్నారు.

# శేరిగూడలో దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ శ్రీవారాహి హెూమ్స్ ప్రారంభం

## ■ అందుబాటు ధరల్లో సామాన్యుని సొంతింటి కల నెరవేరుస్తాం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24 (నవభూమి ప్రతినిధి):** ప్రముఖ గృహ నిర్మాణ సంస్థ దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ మరో నూతన వెంచర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ సాగర్ రహదారికి ఆనుకొని దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ శ్రీ వారాహి హెూమ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ యజమాని గుత్తుల సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సాగర్ రహదారిపై ఆహ్లాదకరమైన వాతావరణంలో వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని, కష్టమర్లకు అందుబాటు ధరల్లో బ్యాంకు లోన్ సదుపాయంతో విల్లాలు కూడా నిర్మించి అందిస్తామని తెలిపారు. హెచ్ఎండీఏ అప్రూవల్తోపాటు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వినియోగదారులకు అతి తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే లొకేషన్లో ఈ వెంచర్ను ప్రారంభించినట్లు తెలిపారు. పాట్లను కొన్న తర్వాత ఇబ్బందులు పడకూడదని పూర్తిస్థాయిలో వినియోగదారులకు నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి ముందస్తుగానే అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, నాయకులు పాండు రంగారెడ్డి, కె భూపతి రాజు, సామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురవరం పార్థివ దేహానికి ఎంపీ వద్దిరాజు నివాళి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24** :భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)మాజీ ప్రధాన కార్యదర్శి,లోకసభ మాజీ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మృతి సీపీఐ పార్టీకి,తెలంగాణ సమాజానికి తీరని లోటని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకుని జీవిత పర్యంతరం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సురవరం అని ఎంపీ రవిచంద్ర అన్నారు. రెండు సార్లు నల్గొండ ఎంపీగా, సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పేద,బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆయన కృషి చేశారన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సీపీఐ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆదర్శనగర్ మైసమ్మ గుడి అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందించిన

### మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో ఆల్వాల్ డివిజన్‌కు చెందిన ఆదర్శ్ నగర్ కాలనీవాసులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి. తమ కాలనీలో ఉన్న శ్రీ మైసమ్మ దేవాలయం అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించాలని వారు ఎమ్మెల్యే ని కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి దేవాలయ అభివృద్ధికి తనవంతుగా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఆదర్శ్ నగర్ కాలనీవాసులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు బదం పరుశురాం రెడ్డి , శ్యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# సురవరం మృతి తెలంగాణకే తీరని లోటు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24:** సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కల్గాలని కోరుకుంటున్న.. సురవరం జీవితాంతం రాజీపడని నిదారంభర జీవితాన్ని గడిపారు రాజీ లేని సిద్ధాంత పరమైన పోరాటం చేశారు ఏ నాడు సిద్ధాంతాలను వదలలేదు కింద స్థాయి కార్యకర్త నుంచి ఎంపీ గా వివిధ హోదాల్లో పనిచేసినా ఏ నాడు అహంకారం దరిదాపుల్లోకి కూడా రానివ్వలేదు తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నాకు వారు లేఖ రాశారు వెంటనే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు పెడుతు నిర్ణయం తీసుకున్నాం మహబూబ్ నగర్ జిల్లా కు సురవరం వన్నె తీసుకొచ్చారు వారి సేవలకు గుర్తుగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది మా పీఏసీ సమావేశం లో కూడా సురవరం సేవలను స్మరించుకున్నాం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంతాపం తెలిపారు తెలంగాణ ప్రజలకు ఆదర్శం నిలిచిన వారి ని మా ప్రభుత్వం గుర్తిస్తుంది ..కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు హార్టికల్చర్ యూనివర్సిటీ కి, జైపాల్ రెడ్డి పేరు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టాం.. సురవరం సుధాకర్ రెడ్డి పేరు శాశ్వతం గా నిలిచిపోయేలా మంత్రి వర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం..

# స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24 :-**గొప్ప కామ్రేడ్‌కు లాల్ సలాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహనీయుడు, గొప్ప కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి లాల్ సలాం. శోకతప్త హృదయంతో వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి సీపీఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేయడం అంటే ఎంతటి నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే సాధ్యం. సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రజల జీవనస్థితిగతుల్లో మార్పు రావాలని కాంక్షించారు. సీపీఐలో కీలక నేతగా ఉన్నప్పటికీ అధికారపక్ష నేతలతో సంప్రదింపులు జరిపి ప్రజల కోసం పనిచేసేవారు. 2004లో విద్యుత్ పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ఆ విద్యుత్ పోరాటం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్ రెడ్డి ఆలోచనలు ప్రతిఫలించాయి. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ పరుష పదజాలం వాడలేదు. ఎవరినీ శత్రుభావంతో చూడలేదు. వారిని నేను అత్యంత అభిమానం గల నాయకుడిగా చూస్తాను. వారికి గౌరవం ఇవ్వాలన్న ఆలోచనతోనే అంతిమ సంస్కారాలు అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేబినెట్ సహచరులు అందరూ మగ్దూమ్ భవన్‌కు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

# కెపిహెచ్బీలో టూత్‌క్రూ డెంటల్ కేర్‌ను ప్రారంభించిన వద్దేపల్లి రాజేశ్వరరావు

■ మధు ప్రవీణ్ కుమార్ సేవా రంగంలో ముందుకు రావడం అభినందనీయం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24** : కెపిహెచ్బీ రోడ్ నంబర్ 4లో టూత్‌క్రూ డెంటల్ కేర్ దంత వైద్యశాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. మిత్రుడు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ అధ్యక్షులు మధు ప్రవీణ్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు, కుటుంబ సభ్యులు అతిథిని ఆహ్వానించి సన్మానించారు. ఆధునిక సాంకేతికతతో దంత వైద్య సేవలు అందించనున్న ఈ క్లినిక్ ప్రారంభం స్థానిక ప్రజలకు ఉపయోగకరమని రాజేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యం అన్నారు. ముఖ్యంగా దంత సమస్యలు ప్రతి కుటుంబంలో ఎదురవుతాయన్నారు. మధు ప్రవీణ్ కుమార్ సేవా రంగంలో ముందుకు రావడం అభినందనీయం అని ఆయన అన్నారు. స్థానికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# మౌలిక వసతుల కల్పనతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ నవభూమి ప్రతినిది-ఆగష్టు24:**( గాజుల రామారం డివిజన్ రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాజీవ్ గృహకల్ప సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే అనేక సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అనంతరం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల అసోసియేషన్ సభ్యులు షేక్ సాజిద్, వేణు సాదుల, నాయుడు, ఖయూమ్, రెహమాన్, మోహన్ రెడ్డి, అంజద్, కృష్ణ, మున్నా, షఫీ, ప్రమీల, లక్ష్మి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ కాలనిలో మల్లారెడ్డి నారాయణ ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్ -ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**వాతావరణ ప్రభావం దృష్ట్యా సీజనల్వ్యాధులు ప్రబలకుండావిశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నందు ఈ రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈక్యాంపులో60మందిచిన్నపిల్లలు150 మంది పెద్దవాళ్ళు మొత్తం దాదాపుగా 210 మందికి బీపీ, షుగర్ , ఎత్తు, టెంపరేచర్, బరువు ఆడవారికి ఎగ్జామినేషన్ చెకప్ చేసి వారికి తగిన మందులు ఉచితంగా పంపిణి చేసారు.అవసరం అయిన ఫ్యామిలీ వారికి ఉచితముగా హెల్త్ కార్డు ఇచ్చి దాని ద్వారా ట్రీట్మెంట్, ఆపరేషన్లు కూడా ఉచితముగా చేస్తాం అని డాక్టర్ల బృందం తెలిపారు.ఈ క్యాంపు కార్యక్రమంలో స్త్రీ సంబంధిత వ్యాధుల డాక్టర్ల బృంద చిన్న పిల్లల డాక్టర్ల బృందం క్యాంప్ ఆర్గనైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది విశ్వకర్మ కాలనీ నాయకులు , యువకులు కాలనీవాసులు అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్‌జికె కాలనీ చైతన్య భూమి ప్రాంగణంలో

# బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

- 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు
- తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం
- తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ
- మాజీ కౌన్సిలర్,ఆర్‌జికే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్
- ఈ నెల ఆగస్టు 27 నుండి డిసెంబర్ 27 వరకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా అమలు చేయాలి..!





**కీసర,ఆగష్టు 24,(నవభూమి న్యూస్):** తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో వార వారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారికి 181వ పూలమాల కార్యక్రమానికి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల స్మరించుకొని,అనంతరం మాజి కౌన్సిలర్, ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, ఆర్ జి కే మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. పూలమాల కార్యక్రమం అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన దళిత బిడ్డ తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ కు నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మేరకు బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ,మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కువ జనాభా మన దళిత బహుజనులదేనని మనమంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా అందరం కలిసి బలంగా పోరాడుదామని పిలుపునిచ్చారు..ఎస్సీ, ఎస్టీ, బీసీలము వేరు కాదు మేమంతా ఒకటేనని ప్రజలను చైతన్య పరచడానికి,పాదయాత్ర, రథయాత్రలతో పాటు ప్రతి జిల్లాలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున దళిత బహుజనలంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత రాజేంద్రప్రసాద్, మాల సంఘం గౌరవ అధ్యక్షులు తాడేపల్లి అబ్బులు, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తగిలే రాధాకృష్ణ, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, మాల సంఘం కోశాధికారి చెన్నయ్య,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంఘం సభ్యులు పాడుగుల చంద్రమౌళి,కె వి రావు,జయమయ్య,మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బానుక నర్మద

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ పలు ప్రారంభోత్సవాలు



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 5 వ వార్డు లో రాధిక కాలనీ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు 8 లక్షలతో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ .ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం మీ ఆహ్వానం మేరకు ఈ కాలనీలోకి వచ్చినప్పుడు, రెండు ప్రధాన సమస్యలు మీరందరూ నా దృష్టికి తీసుకుని రావడం జరిగింది . ఒకటి డ్రైనేజీ సమస్య, రెండవది 25 సంవత్సరాలుగా రోడ్డు వేయకపోవడం. ఈ రెండు సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వెంటనే బోర్డు సమవేశంలో మంజూరు చేయించాను ఈ రోజు డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడం నాకు ఆనందంగా ఉంది. అలాగే వర్షాకాలం పూర్తయిన వెంటనే కాలనీలో రోడ్ల నిర్మాణం కూడా చేపడతాను. భవిష్యత్తులో కాలనీలో మరెక్కడైనా అభివృద్ధి పనులు అవసరమైతే, మీరు నాకు తెలియజేయండి.అలాగే రాబోయే రోజుల్లో మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ తమ సమస్య చెప్పిన వెంటనే దానిపై దృష్టి సారించి పరిష్కరించినందుకు బానుక నర్మద కి,బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ కి తమ కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డా.వంశ తిలక్ మరియు స్థానిక బిజెపి నాయకుల అలాగే కాలనీ కి సంబంధించి కాలనీ ప్రెసిడెంట్ డా. ఉమాశ్రీ గారు, చంద్రశేఖర్,సునీత,ప్రసాద్,శ్రీనిత,సుగుణారెడ్డి, నిహాల్,హరీష్,రీతూ లు మరియు తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

నవభూమి





# ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కె.వి.ఆర్ కన్వెన్షన్ నందు శ్రీవాణి రెడ్డి, డాక్టర్ సౌమ్య రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్యాషన్ ఫెస్ట్ ఫ్యాషన్ 4" బిగ్గెస్ట్ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సరికొత్త డిజైన్లతో ఫ్యాషన్, జువెలరీ వంటి ఉత్పత్తులను ఒకే చోట ఏర్పాటుచేస్తూ వినియోగదారులకు అందజేస్తూ ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. పెద్దలు, మహిళలు, యువత ఈ ఎగ్జిబిషన్ ను వీక్షించి వారి ఉత్పత్తులనువినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, నాయకులు కిట్టు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ డైరెక్టర్ ఇంట్లో యూరియా స్వాధీనం

**వరంగల్-నవభూమి:** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఓ సొసైటీ డైరెక్టర్ 26 యూరియా బస్తాలను దారి మళ్లించి ఇంట్లో దాచేశాడు. రైతుల ఫిర్యాదుతో అతని బండారం బయటపడింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయపెల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తిర్మలాయపెల్లిలో గోదాం ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి లారీలో 444 యూరియా బస్తాలు రాగా, అందులో 26 బస్తాలను సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి తన ఇంట్లో దింపుకున్నాడు. మిగతా బస్తాలను గోదాంలో నిల్వ ఉంచారు. రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్నారు. అయితే, యూరియా బస్తాలు అయిపోగా, టోకెన్లు మిగలడంతో అధికారులు కంగుతిన్నారు. యూరియా బస్తాలు డైరెక్టర్ యాదగిరి ఇంట్లో ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, ఏవో వీరభద్రం, ఏఈవోలు అతని ఇంటికి వెళ్లి చూడగా బస్తాలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని యాదగిరిపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఏవో తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో యూరియా కోసం రైతుల కష్టాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి.

ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో చేశారు. నంగునూరు మండలం పాలమాకుల, రాంపూర్, మగ్దుంపూర్, ముండ్రాయి, ఓబులాపూర్, బద్దిపడగ, నర్మెట్ట, వెంకటాపూర్ తదితర గ్రామాల రైతులు యూరియా కోసం బారులు తీరారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదిక వద్ద టోకెన్లు ఇస్తే, సొసైటీ వద్ద యూరియా బస్తాలు అందజేశారు. పాలమాకులలో పోలీస్ పహారాలో అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో రైతులు శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు యూరియా కోసం పడిగాపులు కాశారు. చెప్పులు లైన్‌లో పెట్టి దాదాపు 500 మంది వేచి చూశారు. చివరికి 410 యూరియా బస్తాలు రావడంతో అధికారులు ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు.

# చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

## రజతోత్సవం సందర్భంగా కమ్యూనిటీ హాల్ - టూల్ రూమ్ ప్రారంభం





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** వెంకటాపురం డివిజన్‌లోని చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ టూల్ రూమ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ హాజరయ్యారు. ప్రారంభోత్సవాన్ని నిర్వహించి, కాలనీ అభివృద్ధిలో భాగస్వాములైన వారందరికీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని, మల్కాజిగిరి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాలమల్లు, ఉపాధ్యక్షుడు బిక్షపతి గౌడ్, సంయుక్త కార్యదర్శి నారప్ప రెడ్డి, కోశాధికారి సత్యనారాయణమూర్తి, సంఘ సేవకులు డా. పట్టాభి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రామచంద్రయ్య కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ , బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, డిల్లీ పరమేష్, సురేందర్ రెడ్డి, సురేష్, మోసిన్ , ప్రభాకర్ గౌడ్, జమ మహేందర్, జమ్మధర్ ముత్యాలు, జనార్ధన్ తదితర నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కమలాదేవి దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

■ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు ప్యారసాని గౌరీ శంకర్ సతీమణి మరియు మాజీ వార్డు మెంబర్ ప్యారసాని శ్యామ్ కుమార్ మాతృమూర్తి, కీర్తిశేషులు ప్యారసాని కమలాదేవి దశదిన కర్మ నేడు నేరేడ్మెట్‌లోని జీ కె. సరస్వతీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడింది. కార్యక్రమంలో మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, కీర్తిశేషులు కమలాదేవి చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్యారసాని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యారసాని గౌరీ శంకర్ గారి కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఏంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ నాయకులు క్రిశాంక్, బద్దం పరుశురాం రెడ్డి, అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వి జీవకన్, అల్వాల్ మాజీ కౌన్సిలర్ ఎం ఆర్ కరంచందర్ , అల్వాల్ మాజీ కౌన్సిలర్ సామల సత్తిరెడ్డి, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ సాదా కేశవరెడ్డి , బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్, మాజీ బోర్డు సభ్యులు లక్ష్మణ్, రావుల అంజయ్య, జీ.కె. హనుమంతు రావు, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, మధుసూదన్ రెడ్డి, సాయి గౌడ్ , కిరణ్ కుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని గౌరీశంకర్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు .

# కాలనీల మౌలిక వసతులు కల్పనకు

## తప్పకుండా కృషి చేస్తున్నాం: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** కాలనీల మౌలిక వసతులు కల్పనకు తప్పకుండా కృషి చేస్తున్నామని మచ్చు బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ తెలిపారు. ఆదివారం రాయల్ ఎన్క్లేవ్ , లక్ష్మీ నగర్ కాలనీవాసులు కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. రాయల్ ఎన్‌క్లేవ్‌లోని నివాసితుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు నివాసితులు సమావేశమై, రోడ్ నంబర్ 3, మరియు 8, కాలనీలోని ఇతర అవసరమైన ప్రాంతాలతో సహా వివిధ ప్రదేశాలలో సిసి రోడ్లను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా, లక్ష్మీ నగర్ సభ్యులు మరియు నివాసితులు అత్యవసర పనులు అవసరమయ్యే గుర్తించబడిన ప్రదేశాలలో వారి ప్రాంతంలో సిసి రోడ్లను మంజూరు చేయాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. సంఘాలకు సానుకూలంగా స్పందించాను మరియు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి మరియు ఆమోదాలను త్వరగా పొందడానికి ప్రయత్నాలను వారికి కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హామీ ఇచ్చారు

## అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**సూరారం డివిజన్ టీఎస్ ఐఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీఎస్ఐఐసీ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గానికి ముందుగా శుభాకాంక్షలు. జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లలో గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా టీఎస్ఐఐసీ కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం కార్యవర్గానికి నా పూర్తి సహాయసహకారాలుఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నేతి రాజా, ఉపాధ్యక్షులు గోపి యాదవ్, ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు, కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయతో అన్ని ఉన్నట్లే : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూలముల గోపాల్, ప్రధాన కార్యదర్శి టీ.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి కె . సాగర్ రావు, సభ్యులు కృష్ణ, చారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, శేషా చారి, నగేష్, శివ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు లాల్య తండాలో ఫాగింగ్

**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 24 :** కామేపల్లి మండలం లాల్య తండాలో ఆదివారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు.ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,పంచాయతీ స్పె షల్ ఆఫీసర్ బి.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి విక్రమ్ సారథ్యంలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు గాను ఫాగింగ్ నిర్వహించారు.వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి నీరు నిల్వ ఉండ కుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. తాజా ఆహార పదార్థాలను తీసుకోవా లని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి విక్రమ్ ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,స్థానికులు భూక్యా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు

- విద్యారంగానికి వన్నె తెచ్చిన డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి
- డాక్టర్ గోపాల్‌కి డా. సర్వపల్లి రాధాకృష్ణన్ అవార్డు వరించడం పట్ల సర్వత్రా హర్షం









**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యారంగంలో చేసిన అపారమైన కృషికి గుర్తింపుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు లభించింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.

ఎడ్యూటెక్, ట్రస్మా సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని జన్వాడ నియో కన్వెన్షన్ హాల్‌లో కన్నుల పండుగగా నిర్వహించారు. ఏక్ ఉపదేశ్ మీడియా డైరెక్టర్ కుల్దీప్ సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ కుల్వంత్ సింగ్, ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ కుమార్, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్ ల చేతుల మీదుగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం మాత్రమే కాదు, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గత 31 సంవత్సరాలుగా గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్మించిన ఒక విద్యా దేవాలయానికి లభించిన సత్కారంగా వక్తలు అభిప్రాయపడ్డారు. పేద విద్యార్థుల కోసం ఒక కల.... డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి 33 సంవత్సరాల క్రితం ఈ స్కూల్‌ను ప్రారంభించినప్పుడు ఆయనకు ఒకే ఒక్క లక్ష్యం ఉంది... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించాలి. అనేక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని, ఆయన నేడు ఆ కలను నిజం చేశారు. స్కూల్ కేవలం ఒక విద్యా సంస్థగా కాకుండా, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆశాదీపంగా నిలిచిందనీ వారు వివరించారు. విజయాలకు చిరునామా లోటస్ ల్యాప్ విద్యార్థులు... డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మార్గదర్శనంలో, ఈ స్కూల్లో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ఈరోజు దేశంలోని వివిధ రంగాలలో అత్యున్నత స్థానాలను అధిరోహించారు. వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, మరియు పలు ప్రభుత్వ విభాగాల్లో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఉన్నారు. ఇది స్కూల్ అందించిన నాణ్యమైన విద్యకు, మరియు విద్యార్థుల అంకితభావానికి నిదర్శనం.వేలాదిమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి, స్కూల్‌కు గొప్ప కీర్తిని తీసుకొచ్చారు. ఈ అసాధారణ విజయం స్కూల్ విద్యా ప్రమాణాలను, మరియు విద్యార్థుల నిబద్ధతను చాటిచెబుతోంది.ఈ అవార్డు నా బాధ్యతను పెంచింది. ఈ అవార్డును అందుకున్న సందర్భంగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. నా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు నా కుటుంబం సహకారం లేకపోతే ఈ విజయం సాధ్యమయ్యేది కాదు” అని తెలిపారు. ఆయన కృషి, నిస్వార్థ సేవ, మరియు విద్యార్థులపై చూపించిన ప్రేమకు ఇది ఒక అద్భుతమైన గుర్తింపు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఒక విద్యా సంస్థగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఒక విజయగాథగా నిలిచింది. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి కృషిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానికులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# బీహార్ జర్నలిస్టుల పెన్షన్ సొమ్ము పెంపు

- తెలంగాణలో ఈ పథకం అమలు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగష్టు 24:** బీహార్ లో జర్నలిస్టుల గౌరవ పెన్షన్ స్కీమ్ కింద అర్హులైన జర్నలిస్టులందరికీ 6,000 రూపాయలకు బదులుగా 15,000 రూపాయలు నెలవారీ పెన్షన్ అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా గౌరవ పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్ పొందుతున్న జర్నలిస్టులు మరణిస్తే... వారి జీవిత భాగస్వామికి జీవితాంతం 3,000 రూపాయలకు బదులుగా ఇక నుంచి 10,000 రూపాయలు నెలవారీ పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తారని, వారు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం అని, సామాజిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, అలాంటి జర్నలిస్టులకు తమ ప్రభుత్వం గౌరవ పెన్షన్ ఇవ్వడం సముచితమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పేర్కొన్నారు. జర్నలిస్టులు తమ జర్నలిజంను నిష్పాక్షికంగా నిర్వహించడానికి, పదవీ విరమణ తర్వాత గౌరవంగా జీవించడానికి మేము మొదటి నుంచీ జర్నలిస్టుల సౌకర్యాలను జాగ్రత్తగా చూసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలో పెన్షన్ ఇవ్వాలి - టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు గౌరవ పెన్షన్ పథకం అమలవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన జర్నలిస్టులు వేతనాలు, ఇతర ఆదాయాలు లేక ఆర్థిక, ఆరోగ్యపరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు,ప్రభుత్వాలకు సేవలందించిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని ఇటీవల కేరళలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ జర్నలిస్టుల మహాసభల్లో అన్ని రాష్ట్రాలు ముక్త కంఠంతో డీమాండ్ చేయడం జరిగిదని ఆయన గుర్తు చేశారు.

## మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో కౌకూర్లో రోడ్ల మరమ్మతులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కౌకూర్ కాంగ్రెస్ బృందం మైనంపల్లి హనుమంత్ కలిసి, దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయాలని స్థానికులు అభ్యర్థించారు ఆ అభ్యర్థనకు తక్షణ స్పందనగా, ఈ ఆదివారం హనుమాన్ దేవాలయం వెనుక రోడ్డు మరియు యూనియన్ బ్యాంక్, కౌకూర్ సమీప రోడ్డు లోని గుంతలు పూడ్చబడ్డాయి. ఈ రహదారులు చాలా దారుణ స్థితిలో ఉండి, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించేవి. రాబోయే వినాయక చవితి పండుగ దృష్ట్యా, భక్తులు మరియు కాలనీవాసులు సురక్షితంగా, సౌకర్యంగా ప్రయాణించేందుకు ఈ రహదారులు పునరుద్ధరించబడ్డాయి. నిరంతర సహకారం అందించిన మా కార్పొరేటర్ శ్రీ జితేంద్ర నాథ్ కి స్థానిక కాంగ్రెస్ నాయకుడు సామాజిక కార్యకర్త మల్లికార్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో పాల్గొన్న వారు వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్ గారు, అల్లి మల్లేశ్ , గోమారం కేశవ్ రెడ్డి , రాగం కౌశల్ యాదవ్ , అసిఫుల్లా ఖాన్ , ఉత్పల్ మోహంతి , సయ్యద్ అస్లాం , కిరణ్ , శివరాజ్ , చందు , మనిష్ , హరీష్ , సామ్యూల్ , సయ్యద్ సోహైబ్ , సయ్యద్ అబ్బు, నరేష్ మరియు మరికొందరు పాల్గొన్నారు.

## బిహెచ్ఎల్ విస్తా కాలని సమస్యలను పరిష్కరిస్తా:చెరుకుపల్లి





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి బిహెచ్ఎల్ విస్తా కాలనీ లో రోడ్లు పార్క్ లో పేరుకుపోయిన చెత్తతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి,వంశీ కృష్ణ,ప్రియాంక్ రావు,రామకృష్ణ రెడ్డి,యుగేందర్,శివ రామకృష్ణ,సాంబశివ రావు,చక్రి, బాలరాజు,చంద్రశేఖర్,వెంకటేశ్వర రావు,సంతోష్గౌడ్,శుభంమిశ్రా,ఉదయకాంత్ రెడ్డి,నవీన్,సంతోష్,రవి అరోరా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు విద్యుత్ శాఖ ఆదేశాలు

**మేడ్చల్ - ఆగష్టు 24బీ(నవభూమి ప్రతినిధి)**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డిమాండ్ మేరకు తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మండపాల ఏర్పాట్లు చేసుకోవాలని భాగ్యనగర్ ఉత్సవం సమితి మేడ్చల్ కన్వీనర్ గుండ్ల రామతీర్థం తెలిపారు.

## నేరేడ్మెట్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో అష్టాదశ శక్తి పీఠాల

### అమ్మవార్ల విగ్రహాల ఏర్పాటు: బ్రోచర్ ఆవిష్కరించిన ఆలయ కమిటీ





**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :**మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం మండపంలో అష్టాదశ శక్తి పీఠాలకు సంబంధించిన అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మరో సంకల్పానికి ఆలయ కమిటీ శ్రీకారం చుట్టింది . ఈ ప్రక్రియను మాస శివరాత్రి సందర్భంగా ఆలయ వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఆలయ కమిటీ సమావేశంలో చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రానున్న మహా శివరాత్రి పర్వదినం నాటికి ఇక్కడి ఆలయంలో అష్టాదశ శక్తి పీఠాలకు సంబంధించిన అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఇక్కడి ఆలయం మండపంలో ఉన్న 18 స్తంభాలకు ( పిల్లర్లు ) కు డిజైనింగ్ వర్క్ చేయించి , అష్టాదశ శక్తి పీఠాలకు సంబంధించిన అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు కోసం భక్తులు, దాతలు , సహాయం సహకారాలు విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు జిఎం రమేష్, ఎర్ర రాజు, బి ఎం రాజారామ్, సామల సత్యనారాయణ, గంగాధరి రాజు, సువర్ణ లక్ష్మి, జే శివకుమార్, బివి మనోజ్, ఈ గణేష్, వేణుగోపాల్, కట్ట గణేష్, ఆలయ మేనేజర్ నవీన్ కుమార్ , ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.

## జెవివి మెగా హెల్త్ మెడికల్ క్యాంపు విజయవంతం

- వలంటీర్ల కృషి అభినందనీయం
- రాష్ట్ర అధ్యక్షుడు చెలిమల రాజేశ్వర్






**కాప్రా, ఆగస్టు24,(నవభూమి న్యూస్):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా జరుగుతున్న బీపీ, షుగర్ మెడికల్ క్యాంపులు ఈ నెలతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ సౌజన్యంతో 120వ ఉచిత మెగా హెల్త్ మెడికల్ క్యాంపును ఆదివారం చక్రిపురంలోని చక్రి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ మాట్లాడుతూ.. సమాజంలో మూఢనమ్మకాలను అరికట్టడం, విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం, పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వేదిక ప్రధాన లక్ష్యం. నిరంతరం సేవలందిస్తున్న మేడ్చల్ జిల్లా కమిటీ కృషి అభినందనీయం. వాలంటీర్లు, వైద్యులు, కార్యకర్తల శ్రమ వల్లే ఈ శిబిరాలు విజయవంతమవుతున్నాయి అని అన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, వెంకట్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ.. బీపీ, షుగర్ వంటి వ్యాధుల చికిత్స కోసం పేదలు వేలకు వేలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తోంది. అలాంటి సందర్భాల్లో ఉచిత వైద్య శిబిరాలు పెద్ద మేలు చేస్తున్నాయి. ప్రభుత్వం కూడా వైద్యం అందరికీ చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. 10 సంవత్సరాలుగా నిరంతరంగా సేవలందిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు అభినందనీయులు అన్నారు. తదుపరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎన్.రెడ్డి, వరప్రసాద్, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజల్లో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచనా దృక్పథం పెంపొందించడానికి వేదిక కృషి చేస్తోంది. మూఢనమ్మకాలు, ఛాందస భావాలను అరికట్టేందుకు ప్రచారంతో పాటు ఆరోగ్య సమస్యల పరిష్కారానికి నిరంతరం శిబిరాలు నిర్వహించడం వేదిక ప్రత్యేకత అని పేర్కొన్నారు. కుషాయిగూడ (జమ్మిగడ్డ) బస్తి దవాఖాన వైద్యురాలు డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. నిరంతరం 10 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు, కార్యకర్తలు అభినందనీయులు. వారి సేవాభావం సమాజానికి ఆదర్శం అని ప్రశంసించారు. క్యాంపులో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పి.నాగరాజు, రాష్ట్ర ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్ రావు, చెఖుమికి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర హెల్త్ సబ్ కమిటీ కో-కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు, కోశాధికారి తోట శ్రీనివాస్, డాక్టర్లు రమాదేవి, శైలజ, జయరాజ్, విద్యాసాగర్, దేవిక, దీప్తి, నవనీత, చక్రి హై స్కూల్స్ ప్రిన్సిపాల్ స్వప్న, సైకాలజిస్ట్ డాక్టర్ మనోహర్, మెడికల్ క్యాంపు కన్వీనర్ జి.కరుణాకర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు సోమయ్య చారి,శేషు, శేషగిరిరావు, దుర్గా చారి, ఎం.ఎల్.చౌదరి, నాగేశ్వర్ రావు, వెంకటరమణ, నవీన్ యాదవ్, ఉజ్మా, ఆశా, సంజన, మధుసూదన్ రావు, శశంక, యశోద హాస్పిటల్ ఇంచార్జి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు ప్రజాసేవ: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు.



## కంటోన్మెంట్‌లో నీటి సమస్య రాకుండా చర్యలు

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** కంటోన్మెంట్లో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ ఇచ్చారు . ఆదివారం వార్డు 7 ఓల్డ్ గాంధీనగర్ సెయింట్ ఆంథోనీ చర్చ్ సమీప ప్రాంత వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న మంచినీటి ఎద్దడిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా వేయిస్తున్న బోర్ వెల్ డ్రిల్లింగ్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్, రవీందర్ గుప్త, రేమండ్,భవాని, ప్రదీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపట్టాలి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 1 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో రోడ్లు కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్ల పై నీరు నిలిచిపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీఅధ్యక్షులుబీ.వీ. నారాయణ,బి.సతీష్,ఎ. ఉమాపతిరావు, ఎం.శ్రీనివాస్,ఎం.కోటేశ్వరరావు,కె.కృష్ణారెడ్డి,టి.జి.సాయిలు,మల్లేష్ గౌడ్,కుమార స్వామి,మాధవ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఎం.వి.కృష్ణారావు, బాలరాజు,చక్రి,ఆలేగోపాల్,లవీన్కుమార్,శంకర్,ప్రకాష్ రావు,సత్యనారాయణ,రాజు,అలె కిసాన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతానికి కృషి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ కూకట్ పల్లి నియోజకవర్గాల సన్నాహక సదస్సుమూసాపేట్ కేంద్రం నేడే మూసాపేట్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు విజయవంతం చెయ్యండి నేడు జరిగే వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సు ని విజయవంతం చెయ్యాలని మూసాపేట్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పెన్షన్లు పెంచాలిఅని అన్నారు హా డిమాండ్ తో వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో నేడు కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ టౌన్ లో చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తా

# వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉంది: సీఎం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24** :-బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉంది.. దేనినైనా మనం రూపొందిస్తే దాని ప్రయోజనం , పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయి.. దేవుడు గొప్ప డిజైనర్. ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా లేదా అన్నదే ప్రశ్న.. లైఫ్ సైన్సెస్‌లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువు. మనం ప్రకృతి నుంచి నేర్చుకుంటే, మనం తప్పు చేయొద్దు.. కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ . మానవులు కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించారు. మేము తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించాము. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం.. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకునే 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా మారుస్తాం.. తెలంగాణ లైఫ్ సైన్సెస్ కు కేంద్రం గా ఉంది.. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవి ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , మెడ్‌టెక్ వంటి వి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనవి.. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నాం.. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశాం.. ఈ పార్క్ లో పరిశోధన , పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నాం.. ఇక్కడ 60 కి పైగా దేశీయ, అంతర్జాయతీయ కంపెనీలు పనిచేస్తున్నాయి.. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్





సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయి.. స్థానిక స్టార్టప్‌లు, ఎం ఎస్ ఎం ఈ లు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయి.. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి , ఏ ఐ జిహాస్పిటల్ ను అభినందిస్తున్న. చాలా ఏళ్లుగా మన మేధస్సు ని ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం.. ఇప్పుడు మన ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన సమయం వచ్చింది. మా ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుంది... అవసరమైన సహకారాన్ని అందిస్తాం.. డేటా గోప్యత ను పాటిస్తూనే ఇక్కడ ప్రజల వైద్యసహాయం కోసం అవసరమైన డేటా ను అందజేస్తాం.. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్స్ తో అనుసంధానం చేస్తాం.. ప్రస్తుతం ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయి.. పన్నులు, యుద్ధాలు,వాణిజ్యపరమైన అడ్డంకులు వంటివి ఎదురవుతున్నాయి.. ఈ సమయంలో ఆవిష్కరణలు చేయడానికి సరైన వేదిక తెలంగాణ. మానవాళి ని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనందరం ప్రయత్నం చేద్దాం..

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి: కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 13 14 డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమ ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి అధ్యక్షులు శ్రీ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి మహిళ అధ్యక్షురాలు ఇందిరా, వర్మ రాజు, పంగ శ్రీనివాసరావు,కృష్ణమరాజు, ఏలూరి సత్య నాని, శ్రీశైలం యాదవ్,రమణారెడ్డి జట్టి, శ్రీనివాస్ రెడ్డి చిర్రా, విజయ్ కుమార్, రమేష్, జనార్ధన్ రెడ్డి, చారి బాణాల, విజయ్ కావూరు, జైపాల్ రెడ్డి, హనుమ ప్రసాద్,సతీష్, రఘురాజు, సురేష్ రాజు, సుబ్బి రామిరెడ్డి, ప్రసాద్ చంద్రశేఖర్ రెడ్డి, విజయ్, కరుణాకర్, గంధం పృథ్వి, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి,



కిషోర్,ఆంజనేయులు,రామానాయుడు,శ్రీదేవి,నగీన,కరుణ, అనురాధ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు నచ్చి పార్టీలోకి జోరుగా చేరికలు

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరునున్న వచ్చి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లో చేరుతున్నారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెప్పారు . ఆదివారం వార్డు 2 రసూల్ పుర బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, జహంగీర్,నగేష్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో వారికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**ప్రగతి నగర్ లోని సేవ్ మెడికల్స్ క్రాంతి కుమార్ మ 6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగ్గా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ్ మెడికల్ క్యాంపుకు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని బిపి, షుగర్, మరియు బ్లడ్ చెకింగ్ చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సేవ్ మెడికల్ సిబ్బంది ని అభినందించారు

# ఘనంగా బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం

### మాధవరం రోజాదేవి, రంగారావుల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళిన శ్రేణులు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈరోజు ఉదయం నరేన్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు ల ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ నుండి ప్రధాన నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలతో కలిసి భారీగా బయలుదేరి వెళ్లారు.

# రిజర్వేషన్ల కల్పనకు కసరత్తు

### ■ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై ప్రజాభవన్‌లో సమావేశమైన మంత్రుల కమిటీ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24 :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో ప్రత్యేకంగా సమావేశమై కసరత్తు చేసింది . రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన చేపట్టాము. ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్లు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపీరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో పెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాం. ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్ళింది. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్ లో ఉంది. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయం కోరారు. ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి మరియు ఢిల్లీలో ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. సమావేశంలో మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కమిటీ సభ్యుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కి తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# రాజ్యాంగ రక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

### ■ యాప్రాల్ అంబేద్కర్ సంఘం సీనియర్ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** రాజ్యాంగ రక్షణలో అందరు భాగస్వాములు కావాలని అంబేద్కర్ సంఘం వ్యాపారాలు శాఖ సీనియర్ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు చెప్పారు .ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గత 86 వారాలుగా నిర్విరామంగా జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొంటున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు . రాజ్యాంగ రక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు . ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 86 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా కొనసాగింది. అంబేద్కర్ సంఘం సీనియర్ సభ్యులు సభ్యులు బుర్కా కృష్ణ ఏపీ బాబు, చిర్ర మహేష్ కుమార్ ఎం యాదగిరి ఆలూరి రామచందర్ మాణిక్ రాజు పేగుడా ప్రవీణ్ కుమార రాచ రవీందర్ మాల రాజు సూర్య కుమార్, జి కృష్ణ,మహేష్ కుమార్, దుంపల నర్సింగరావు శ్రీలత ,రాము, మరియు కింది బస్తి యువకులు కూడా పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కౌకూర్ లో 83 వ వారం జ్ఞానమాల మచ్చు బొల్లారం డివిజన్ 133 కౌకూర్ గ్రామంలో ఆదివారం జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 83వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాదులు జేబీఎస్ సలహాదారులు జిపి శ్యామ్ రావు. తుమ్మల నర్సింగ్ రావు. మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. డి జయమ్మ. మహనీయులకు పూలమాలంకరణ చేయగా జేబీఎస్ ఉపాధ్యక్షులు గుమ్మడి బాల్ నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. డిఎల్ సర్వీస్. ఆర్ వీరన్ కుమార్. రాజు. మొదలగువారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జై భీమ్ నినాదాలు తో మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# వివేకానంద నగర్‌లో విద్యుత్ వైర్ల సర్దుబాటు

### ■ జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బందితో పనులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** వినాయకచవితి పండుగను దృష్టిలో ఉంచుకొని వివేకానంద నగర్ డివిజన్‌లోని రామకృష్ణ వీధిలో సర్వీస్ విద్యుత్ వైర్లను సురక్షితంగా అమర్చే పనులు చేపట్టారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది, గణేష్ యూత్ కమిటీ సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ సమయంలో విగ్రహాలకు విద్యుత్ లైన్లు తగలకుండా ముందు జాగ్రత్త చర్యగా లోపలకు ఉన్న వైర్లను పైకి ఎత్తి అమర్చుతున్నామని పురంధర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ షాక్‌ల ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ చైతన్య, లైన్ ఇన్స్పెక్టర్ దస్తగిరి, లైన్మన్ శ్రీనివాస్, యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్, అశ్విత్, రిత్విక్, నందు, కిషోర్, సాయి జలంధర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు కూడా సహకరించాలని అసోసియేషన్ కోరింది.

# ఎర్రబెల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశానికి భారీ ర్యాలీ



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24:** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆల్విన్ కాలనీ నుండి మియాపూర్ వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీకి శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు నేతృత్వం వహించారు. 124వ డివిజన్ ఆల్విన్ కాలనీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

## హాజరైన మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్‌లు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24 :** మేడ్చల్ జిల్లాలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రముఖ నాయకులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కూకట్పల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీగా తరలి వచ్చారు.

# విత్తన గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**మేడ్చల్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనా గణపతిని మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కీసర మాజీ సర్పంచ్ మాధురి వెంకటేష్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42% బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసికొచ్చినపుడే బిందేశ్వర్ ప్రసాద్ మెండెల్‌కు నిజమైన నివాళులు





**మేడ్చల్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42% రిజర్వేషన్ బీసీ బిల్లు కేంద్రం ప్రభుత్వం అమల్లోకి తీసుకోచినపుడే బింధేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ బి పి మండల్ జయంతి సందర్బంగా వారికి నిజమైన నివాళి. చిలుగురి సుధాకర్ మాజీ అధ్యక్షుడు, అరుంధతి యువజన సంఘం, మర్పల్లిగూడ గ్రామంరేపు గ్రామ గ్రామనా బి పి మండలం యాదవ్ జయంతి ఘనంగా నిర్వహించాలి మండల్ కమిషన్లోని 40 సిఫార్సులు అమలు చేసినపుడే డా.బాబాసాహెబ్ అంబెద్కర్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ కి నిజమైన నివాళి మీసాల అరుణ్ కుమార్ర్ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి 228వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా సి.సుధాకర్ మాజీ అధ్యక్షుడు, అరుంధతి యువజన సంఘం, మర్పల్లిగూడ గ్రామం విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసినివాళులుఅర్పించారు. సుధాకర్ . డా. బాబాసాహెబ్ అంబెద్కర్ భారత రాజ్యాంగం రూపొందించటం వల్లే ఈరోజు బహుజనులు సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా అగ్రవర్ణాలకు పోటీ పడే విధంగా ఎదుగుతున్నారు అని చెప్పారు. డా. బాబాసాహెబ్ అంబెద్కర్ బడుగు బలహీన అట్టడుగు వర్గాల జాతిపిత అని కీర్తించారు. నిత్యపూలమాల కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న అరుణ్ కుమార్ కి నా పూర్తి సహాయసహకారాలు ఉంటాయి అని తెలియజేసారు.రెపు బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్బి పి మండల్ 107 వజయంతిసందర్భంగా ఈ రోజు ముఖ్యఅతిథిలు ఆయన చిత్రపటానికి అతిధులు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎం.అరుణ్ కుమార్ మాట్లాడుతూ అయన వారణాసి లో ధనిక భూస్వాముల కుటుంబంలో జన్మించాడు, అయన తండ్రి 1911 ఢిల్లీ దర్బార్లో భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తి. బి పి మండల్ తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకొని అయన 1968 సంవత్సరంలో బీహార్ 7 వ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ఫిబ్రవరి 1 నుండి మార్చి 22 వరకు), కానీ అయన 50 రోజుల తర్వాత రాజీనామా చేశాడు. బి పి మండల్ 1967-1970 వరకు 1977-1979 వరకు బీహార్ రాష్ట్రం నుండి మాధేపుర పార్లమెంటు సభ్యుడిగా సేవలు అందించారు. జనతా పార్టీ ప్రభుత్వం 1 జనవరి 1979 న మొరార్జీ దేశాయ్ అద్వర్యం లో బి పి మండల్ అధ్యక్షతన ఐదుగురు సభ్యుల మండల్ కమిషన్ ను నియమించారు. సామాజిక, విద్యా, ఆర్థిక పరంగా 11 సూత్రాలు ఆధారంగా తీసుకొని మండల్ కమిషన్ రూపొందించారు బి పి మండల్ గారు. ఈ నివేదిక భారతదేశంలోని మొత్తం జనాభాలో హిందూ మరియు హిందూయేతర ఓబీసీల జనాభా దాదాపు 52% ఉన్నారు అని వెల్లడించింది. దీని ప్రకారం, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని పోస్టులలో 52% రిజర్వేషన్ వారికి రిజర్వ్ చేయబడాలి. అయితే ఈ నిబంధన రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4) 16 (4) ప్రకారం రిజర్వేషన్ యొక్క మొత్తం క్వాంటం 50% కంటే తక్కువగా ఉండాలని అనేక సుప్రీం కోర్టు తీర్పులలో పేర్కొన్న చట్టానికి విరుద్ధంగా ఉంటుంది అని దీనిని దృష్టిలో ఉంచుకుని ఓబిసి ల కొరకు ప్రతిపాదిత రిజర్వేషన్ అనేది ఒక సంఖ్యగా నిర్ణయించబడాలి, ఎస్సి %యా% లకు 22.5% కి చేర్చబడినప్పుడు 50% కంటే తక్కువగా ఉంటుంది. ఈ చట్టపరమైన అడ్డంకుల దృష్ట్యా, కమిషన్ 27% రిజర్వేషన్ మాత్రమే సిఫార్సు చేసింది. 2019 లో అగ్రవర్ణాల ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇడ్లీయుఎస్ 10% రిజర్వేషన్ కల్పించడం కోసం 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా పరిమితిని 60% కి పెంచారు. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల ఎస్ఇబిసి కూడా కేవలం 27% స్థానంలో 52% రిజర్వేషన్ అందించడానికి ఇదే ప్రక్రియ చేయాలి, కానీ బీసీ లకు రిజర్వేషన్స్ ఇవ్వరు అని గుర్తు చేసారు. కాంగ్రెస్, బిజేపీ తరతరాలు పరిపాలించిన మండల్ కమిషన్ లో పొందు పరిచిన 40 సిఫార్సులు అమలు చేస్తే భారతదేశంలో అత్యున్నత స్థాయిలో మన బహుజనులే ఉంటారు అని తెలియజేసారు, బీపీ మండల్ భారత దేశం లోని బీసీ ల జీవితాలలో వెలుగుని నింపిన నేత అని కీర్తించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యంగంలో ఆర్టికల్ 340 రాయడం వల్లే బీసీ ల కోసం కాక కెలుస్కర్ కమిషన్ తరవాత మండల కమీషన్ ఏర్పాటు జరగడం వల్ల ఈరోజు 27శతం రిజర్వేషన్ రావటం జరిగింది. మండల్ అమల్ కరో, యా కుర్చీ కారో అని 41 రోజులు ఢిల్లీలోని బోట్స్ క్లబ్ కాన్షీరామ్ ఉద్యమం చేసాడు, అపుడు మండల్ కమీషన్ లోని 40 సిర్ఫర్సులో ఒక సిఫర్సు అమలు చేసారు. అయితే, 26 డిసెంబర్ 2015 న టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించినట్లుగా, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు చట్టబద్ధమైన సంస్థల పరిధిలో కేవలం 12 శాతం మంది ఉద్యోగులు మాత్రమే ఇతర వెనుకబడిన తరగతుల సభ్యులు . 79,483 పోస్టులలో, ఓబిసి ల నుండి వచ్చిన ఉద్యోగులు 9,040 మాత్రమే చేస్తున్నారు డేటా చూపిస్తుంది అంటే భారత రాజ్యాంగం పూర్తిగా అమలుపర్చలేదు అని తెలుస్తుంది. అందుకే బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ అందరూ కలసి మన ఓటు మనమే వేసుకోవాలి, బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలి అని తెలియజేసారు అపుడే అందరికి సమాన హక్కులు కల్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒక్కరికిపేరుపేరునాహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్ఈ రోజు సూక్తి లలిత్ చెప్పారు సమానత్వం అనేది సమాన వ్యక్తుల మధ్య మాత్రమే, అసమానతను సమానంగా ఉంచడం అంటే అసమానతకు స్థిరత్వాన్ని అందించడం అని బి పి మండల్ మాటలు గుర్తుచేశారుఈ కార్యక్రమం లో కట్కూరి నర్సింగ్ రావు అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), బండారి రాందాస్ అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇడబ్ల్యూఎస్ కాలనీ, సి.నారాయణ, మీసాల రాజేష్ కుమార్ అధ్యక్షుడు, ఎస్సీ సెల్, బిఆర్ఎస్ పార్టీ, పోచారం మునిసిపాలిటీ, కడప రవి, బొడ్డు నర్సింగ్ రావు, సి.వంశీ, సి.నిఖిల్, సి.వికాస్, సి.ఉపేందర్, సి.ముఖేష్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్‌వాహనాలను దొంగలించిన ముగ్గురు దొంగల అరెస్ట్

**జవహర్ నగర్,ఆగస్టు24,(నవభూమి న్యూస్):**జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మోటార్ వెహికల్స్ దొంగతనాలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులు మహమ్మద్ అబ్దుల్ కలాం, జూలు వెంకటేష్, సాయిని రామ్ ప్రసాద్ లను జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది పట్టుకొని వారి వద్ద నుండి 13 మోటార్ వెహికల్స్ ని స్వాదినపరుచుకున్నారు. వివారాలలోకి వెళ్ళగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో అధిక సంఖ్యలో మోటార్ వెహికల్స్ దొంగతనాలకి గురి అవుతున్నాయి అనే సమాచారంతో బరిలోకి దిగిన జవహర్ నగర్ క్రైమ్ పోలీస్ లు డి ఐ శ్రీనివాస్ ఆద్వర్యంలో క్రైమ్ స్టాఫ్ విచారణ చేపట్టగా, మంచిర్యాల జిల్లా దండిపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు చెడు వెసనాలకి బానిసై వారి విలాసాల కొరకు మోటార్ వెహికల్స్ దొంగతనలకు పాల్పడుతున్నట్టు నిర్దారించారు. ఈ విచారణలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ తో పాటు చుట్టూ పక్కల ఉండే పోలీస్ స్టేషన్ పరిదుల్లో ఈ ముగ్గురు వ్యక్తులు దొంగతనాలకి పాల్పడుతున్నట్టు తెలిసినది. వారు దొంగతనం చేసిన మొత్తం పదమూడు మోటార్ వెహికల్స్ ని పోలీస్లు




స్వాదీన పరుచుకొని పిర్యాదు దారులకి అప్పగించడం జరిగినది. జవహర్ నగర్ పోలీస్ వారు చేసిన ఈ పనికి కుషాయిగూడ ఏ సి పి వెంకట్ రెడ్డి, జవహర్ నగర్ క్రైమ్ డి ఐ శ్రీనివాస్, గారు, డి ఎస్ ఐ భాస్కర్ రెడ్డి,తోటి సిబ్బందినందరిననీ ప్రశంసించినారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**వినాయక చవితి పురస్కరించుకొని దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామ పెద్ద చెరువు దగ్గర మున్సిపల్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించి నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిమజ్జన సమయం లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, లైటింగ్, క్రేన్, భద్రత కోసం బారికేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, మున్సిపల్ ఏఈ సురేందర్ నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్, నవీన్ చెరువు కట్టమైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు గడీల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పుప్పాల భాస్కర్‌ను కలిసిన టిఐఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గ సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందినటువంటి కమిటీ సభ్యులు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాలభాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు నేతి రాజా ని, ఉపాధ్యక్షులు గోపి యాదవ్ ని, ప్రధాన కార్యదర్శి గిరిధర్ ని కోశాధికారి కృష్ణమూర్తి ని, భాస్కర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు గారు కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ భవనంలో 2 రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించనున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24 :** 29 రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతో పాటు ఆరు రాష్ట్రాల శాసన మండళ్ల చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా 1925 ఆగస్టు 24న సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్‌గా ఎన్నికైన విఠల్ భాయ్ పటేల్ స్మారకార్థం పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసి, దేశంలో శాసనసభల చరిత్రను తెలియజేసే ఎగ్జిబిషను ప్రారంభించిన అమిత్ షా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

## మర్మ క్షేమ ఆయుర్వేద హాస్పిటల్‌ను ప్రారంభించిన డాక్టర్ సత్యం శ్రీరంగం

- భారతదేశం ప్రాచీన వైద్యానికి పుట్టినిల్లు
- మూడు తరాల నిష్ణాతులైన వైద్యుల బృందం ఆధునిక చికిత్సలతో సేవలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 24 :** ఎస్.ఆర్.నగర్‌లో 'మర్మ క్షేమ' హాస్పిటల్ ప్రారంభమైంది. టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై, హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం ప్రాచీన వైద్యానికి పుట్టినిల్లు అని అన్నారు. మర్మ క్షేమ ఆయుర్వేద హాస్పిటల్ 87 సంవత్సరాల పురాతన వైద్య వారసత్వంతో ముందుకు వచ్చిందని, 1939 నుంచి చెన్నై, బెంగళూరు, కేరళలో తమ సేవలను అందిస్తోందని డాక్టర్ సత్యం శ్రీరంగం తెలిపారు. ధన్వంతరి అందించిన ప్రాచీన సంప్రదాయ వైద్య పద్ధతుల ద్వారా ఈ హాస్పిటల్ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. మూడు తరాల నిష్ణాతులైన వైద్యుల బృందం ఆధునిక చికిత్సలతో మర్మ చికిత్సను మిళితం చేసి, ఆరోగ్యం, ప్రకాశం, సామరస్యాన్ని పునరుద్ధరించడానికి కృషి చేస్తుందని ఆయన వివరించారు. మర్మ చికిత్సలో కీలకమైన శక్తి బిందువులను (మర్మాస్) ఉత్తేజితం చేయడం ద్వారా రక్త ప్రసరణను మెరుగుపరచడం, లోతైన ఉద్రిక్తతను విడుదల చేయడం, శరీరం యొక్క సహజ వైద్య శక్తిని ప్రేరేపించడంపై దృష్టి సారించారని తెలిపారు. ఈ చికిత్స ప్రామాణికమైనది, నొప్పిత లేనిది, మరియు శాంతియుతమైన అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఆయుష్ టీవీ హరికృష్ణ, ఎండీ సుంబిజ్ సొల్యూషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెడ్ భక్తి వన్ ఛానల్ జగన్మోహన్, సీఈవో ఎంక్యూఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈవో బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండీ లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, ఏన్షియంట్ ఇండియన్ టెక్నాలజీ ఎం.ఆర్. మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డీఎన్‌బీ అనేస్తేషియా %ర% ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డాక్టర్ వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఆర్గాటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఏసీపీ ఎస్.ఆర్.నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడి ఓటు చోరీ- రాహుల్ పాదయాత్రకు మద్దతు ఇవ్వండి

- తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం







**మేడ్చల్- ఆగష్టు 24:(నవభూమి ప్రతినిధి )**మేడ్చల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పక్కన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రచార రథాలను మీనాక్షి నటరాజన్ ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కాంగ్రెస్పార్టీజెండానుఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఓట్లు చోరీ చేసి నాలుగు సార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. తమ పార్టీకి అనుకూలంగా లేని ఓట్లను తొలగించి పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటును ఓటర్ జాబితాలో చేర్పించి లబ్ధి పొంది నాలుగు సార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ఓట్ల చోరీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగనంత అభివృద్ధి సీఎం రేవంత్రెడ్డిహయాంలోజరుగుతుందని , అభివృద్ధి, సంక్షేమం సమపాలలో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని హామీలను నెరవేర్చే ప్రయత్నంలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇప్పటికే మహిళలకు ఇచ్చిన హామీలో ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలుగత10సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లుదాం అనుకుంటే బిజెపి బీఆర్ఎస్ పార్టీతో లోపాయి కారి ఒప్పందం చేసుకొని అడ్డంకులు సృష్టిస్తుందని ఆరోపించారు. నరేంద్ర మోడీ ఓట్ల చోరీ వ్యవహారంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు రేవంత్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పై ప్రచారం చేసేందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రచార రథాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ మోడీ ఓట్ల చోరీ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరూ పద్ధతి ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఓట్ల చోరీ వ్యవహారాన్ని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ప్రచార రథాలను ఏర్పాటు చేసిన డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డిని అభినందించారు. రాష్ట్రంలో డిసిసి,పిసిసి కమిటీలను సమన్వయ పరిచి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సినీ నిర్మాతలు,దర్శకులతో సీఎం రేవంత్ రెడ్డి మీట్

### సినిమా పరిశ్రమలో పని వాతావరణం బాగా ఉండాలి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 24 :**సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతా ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమ కు పూర్తి సహకారం ఉంటుంది..పరిశ్రమలోకి కొత్త గా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి..పరిశ్రమ లో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది..స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం ..తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లింది..తెలంగాణ లో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ..పరిశ్రమ లో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను..పరిశ్రమ లో నిర్మాతలు,కార్మికుల అంశం లో సంస్కరణలు అవసరం..కార్మికుల విషయం లో నిర్మాతలు మానవత్వం తో వ్యవహరించాలి..నిర్మాతలు,కార్మికులు,ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుంది..సినీ కార్మికులను,నిర్మాతలను కూడా మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. సినిమా పరిశ్రమ కు మానిటరింగ్ అవసరం.. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందాం..పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించదు అందరూ చట్ట పరిధి లో పని చేయాల్సిందే..పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్ గా ఉంటా హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోంది.. తెలుగు సినిమా ల చిత్రీకరణ ఎక్కువ గా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి.. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమ ను ఉంచడమే నా ధ్యేయం..

## వారసత్వంతోనో, పెళ్లితోనో కాదు... నా స్వశక్తితోనే గుర్తింపు తెచ్చుకున్నా: ఉపాసన కొణిదెల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:**తనకు వచ్చిన గుర్తింపు వారసత్వం వల్లనో, వివాహ బంధం వల్లనో వచ్చింది కాదని, ఎన్నో ఒత్తిళ్లు, బాధలను ఎదుర్కొని తన స్వశక్తితోనే ఈ స్థాయికి చేరుకున్నానని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అర్ధాంగి, ప్రముఖ వ్యాపారవేత్త ఉపాసన కొణిదెల స్పష్టం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఖాస్ ఆద్మీ పార్టీ' అనే వినూత్న ఆలోచనను పంచుకుంటూ, ఒక వ్యక్తిని ఏది ప్రత్యేకంగా నిలబెడుతుందనే అంశంపై స్ఫూర్తిదాయకమైన పోస్ట్ చేశారు.డబ్బు, హోదా, విజయం, కీర్తి వంటివి ఒక వ్యక్తిని గొప్పవారిని చేస్తాయా? లేక వారిలోని అంతర్గత లక్షణాలైన భావోద్వేగ స్పష్టత, ఇతరులకు సాయం చేసే గుణం వంటివి గొప్పవారిని చేస్తాయా? అని ఉపాసన తన పోస్టులో ప్రశ్నించారు. సమాజం తరచుగా బాహ్య విజయాలకే విలువ ఇస్తుందని, ముఖ్యంగా మహిళలను నిరాడంబరంగా ఉండాలని, తమ వంతు వచ్చేవరకు ఎదురుచూడాలని చెబుతుందని, కానీ పెద్ద కలలు కనడాన్ని మాత్రం సమాజం ప్రోత్సహించదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పెన్షన్లు కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు కోసం 25న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 24:(నవభూమి ప్రతినిధి)**సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తారీఖున చలో కలెక్టర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు ఉదయం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో పసుల అంజయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు తాను ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచలేదనీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలని ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు గత 15 రోజుల నుండి సూరారం డివిజన్లో పలు బస్తీలలో ప్రజా సమస్యల మీద సర్వేలు నిర్వహించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ప్రధానంగా సూరారం డివిజన్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి మాన్యువల్స్ నుండి మురుగునీరు రోడ్లమీద పారుతూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని గుంతల మయంగా రోడ్లు ఉన్నాయని షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డు రాజీవ్ గాంధీ పార్కు దగ్గర నుండి షాపూర్ నగర్ సిఎంఆర్ స్కూల్ వరకు షాపూర్ నగర్ బొడ్రాయి నుండి మారుతి మెడికల్ హాల్ వరకు పూర్తిగా ఆక్రమణకు గురై ప్రజలు నడవడానికి కూడా అసౌకర్యంగా ఉందని ఎమర్జెన్సీ టైంలో కనీసం అంబులెన్స్ వచ్చే దారి కూడా లేదని డివిజన్లో కమ్యూనిటీ హాల్స్ ఉన్న ప్రజల అవసరాలకు ఉపయోగపడకుండా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని వాటిని వెంటనే గుర్తించి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు సౌకర్యాలు లేవని కనీసం మంచినీళ్లు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రభుత్వపాఠశాలల బాత్రూంల దగ్గర నుండి వెళితేనే ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుందని లోపటికి వెళ్ళే విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచన చేయాలని అన్నారు డివిజన్లో ఉన్న అంగన్వాడీ సెంటర్లకు కూడా సొంత భవనాలు లేక అద్దె రూములలో పిల్లలు, టీచర్స్ ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే అంగన్వాడి సెంటర్ల అన్నింటికి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య కరుణాకర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును రద్దు చేయాల్సిందే..

- దేశ వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు..
- నాగారం స్టార్ కన్వెన్షన్ హాల్లో వక్ఫ్ చట్టంపై మహా సభ





**కీసర, ఆగష్టు 24,(నవభూమి న్యూస్)** : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లును రద్దు చేసే వరకు దేశ వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తామని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం హజ్రత్ మౌలానా ఖలేద్ సైఫుల్లా రెహమానీ పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన కొత్త ఎండోమెంట్ చట్టంపై మేడ్చల్ జిల్లా కీసర మండల నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం హజ్రత్ మౌలానా ఖలేద్ సైఫుల్లా రెహమానీ సంరక్ష కత్వంలో వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎ ఐ ఎం పి ఎల్ బి) కు పూర్తి మద్దతుకై ముస్లిం ల మహాసభ నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న హజ్రత్ మౌలానా ఖలేద్ సైఫుల్లా రెహమానీ మాట్లాడుతూ...ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా (సేవ్ వక్ఫ్-సేవ్ కాన్స్టిట్యూషన్ ఉద్యమం) సేవ్ వక్ఫ్ సేవ్ కాన్స్టిట్యూషన్ హిందుస్తాన్ జిందాబాద్ కాన్స్టిట్యూషన్ జిందాబాద్ ఖావతీన్ ఇజ్తెమా వక్ఫ్ అవగాహన కార్యక్రమం మహిళలు, కళాశాల బాలికల కోసం వక్ఫ్ చట్టం-2025 కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రచారంలో భాగంగా జిల్లాలు, నగరాలలలో మహిళలు, పురుషులకు సంబంధించిన నిరసన కార్యక్రమాల పరంపర కొనసాగుతోందని అన్నారు. వక్స్ సవరణలు మత, సాంస్కృతిక, మత సామరస్యం, రాజ్యాంగ నిర్మాణంపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు మతపరమైన ఎజెండాకు మద్దతు ఇస్తున్నాయని, తద్వారా లౌకికవాదానికి సంబంధించిన వారి తప్పుడు వాదనలను బహిర్గతం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ సవరణలు ఇస్లామిక్ బోధనలు, మతపరమైన స్వేచ్ఛలు, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక విలువలను ఉల్లంఘించాయన్నారు. వివిధ మత, కమ్యూనిటీ-ఆధారిత, సామాజిక సమూహాల సహకారంతో దేశవ్యాప్త ఉద్యమానికి ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. ఈ సవరణలు పూర్తిగా రద్దు చేయబడే వరకు కొనసాగుతుందని, ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడదని, మార్పులను వ్యతిరేకిస్తూ బలమైన,రాజ్యాంగ బద్ధమైన ఉద్యమాన్ని ప్రారంభిస్తామని బోర్డు హామీ ఇచ్చిందన్నారు. ఉద్యమం ప్రారంభ దశ వక్స్ ఆస్తులు, రాజ్యాంగ హక్కులపై సవరణల ప్రభావాల గురించి అవగాహన పెంచడంపై దృష్టి పెడుతుందన్నారు. "సేవ్ వర్ఫ్, సేవ్ ది కాన్స్టిట్యూషన్" పేరిట ఈ ఆందోళనలు జరుగుతాయని అన్నారు. ప్రారంభ నిరసనలు ఈద్ అల్-అదా వరకు కొనసాగుతాయి, తదుపరి దశకు సంబంధించిన ప్రణాళికలు నిర్ణయించ బడతాయన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత ముస్లిం వ్యక్తిగత న్యాయ మండలి అధ్యక్షురాలు దేమత్ బోర్కతుహుమ్,(న్యాయవాది) కన్వీనర్ జలీసా యాసీన్ సాహెబా, మహిళా విభాగం,అఖిల భారత ముస్లిం వ్యక్తిగత న్యాయ మండలి అతిథి వక్తలు హజ్రత్ ములానా ఎండి. హుస్సముద్దీన్ సాని,జాఫర్ పాషా, మౌలానా గయాస్ అహ్మద్ రషాది, సభ్యుడు అఖిల భారత ముస్లిం పుసనల్ లా బోర్డు హజ్రత్ ములానా ఎండి. ముసద్దీకుల్ ఖాస్మీ,జనాబ్ హమేద్ మహమ్మద్ ఖాన్,మాజీ ప్రెసిడెంట్ జుమాతే ఇస్లామీ హింద్, కళంగాణ గమనిక: జెంట్స్ కోసం ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాటు డా. ఖుద్సా సుల్తానా,నసేరా ఖానం సాహెబా సభ్యుడు మజ్లా షురా హెచ్ డా. రఫత్ సీమా సాహెబా ప్రిన్సిపాల్ జామియా మకరేముల్ అన్లాగ్,హఫ్సా అబేదీన్ సాహెబా,సయ్యద్ ఒమర్ షఫీ జిల్లా కన్వీనర్ కీసర మండల పరిధిలోని నాగారం మున్సిపాలిటీ మాజి కో ఆప్షన్ మెంబెర్ ఆదాం షఫీక్ ,అనీస్, హబీబ్, ఖాజా, అయూబ్ బేగ్,గౌస్, అక్బర్, అజీమ్, మహ్మద్, యూసఫ్, ఇస్లాం, రైస్, ఆశ్రఫ్ , హనీఫ్, షఫీ, ముస్లిం పెద్దలు సోదరలు, సోదరీమణులు పాల్గొన్నారు.